**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.27.07.2018.**

## <u>బైకు దొంగతనానికి పాల్పడిన కేసులో నిందితునకు మూడు నెలలు జైలు శిక్ష</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పటమట పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.284/ 2018 సెక్షన్ 379 ఐ.పి.సి** కేసులో నిందితుడైన కృష్ణాజిల్లా, నూజివీడుకు చెందిన వంటెద్దు కృష్ణ(25)కు ఈ రోజు అనగా ది.27.07.2018న 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు మూడు నెలలు జైలు శిక్ష విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, పటమట, కొల్లెపరవారి వీధి, రామలింగేశ్వర నగర్‌కు చెందిన పీత జగదీష్ అను అతనికి ఉన్నటువంటి ఎపి16బిసి2014 నెంబరు గల బజాజ్ డిస్కవర్ మోటారు సైకిల్‌ను ది.07.05.2018వ తేది ఇంటి ముందు పెట్టి తిరిగి తెల్లవారు జామున తన బైకును చూచుకొనగా పై నిందితుడు బైకును దొంగిలించడం జరిగింది.

ఈ క్రమంలో భాదితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటమట పోలీస్‌స్టేషన్ ఎ.ఎస్.ఐ శ్రీ రంగనాదులు గారు కేసు నమోదు చేసి, సిసిఎస్ పోలీసు వారికి పంపగా సిసిఎస్ ఎస్.ఐ శ్రీ వి.శ్రీనివాసరావు గారు దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన కృష్ణాజిల్లా, నూజివీడుకు చెందిన వంటెద్దు కృష్ణ(25)పై కేసు నిరూపించ బడటంతో, 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని గారు, ఈ రోజు అనగా ది.27.07.2018న నిందితునకు మూడు నెలలు జైలు శిక్ష విధించడం జరిగింది.

---xx---